18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 7 అక్టోబరు 2024 పేజీలు 8




# చివరి ఎకరాకు సాగు నీరందించడమే లక్ష్యం

## రైతన్నకు వెన్నెముకగా కూటమి పాలన
## అద్దంకి బ్రాంచ్ కెనాల్‌పై పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గంలో 35 కిలోమీటర్ల మేర ప్రవహిస్తూ 1.80 లక్షల ఎకరాలకు నీరందించే అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18/0ను రైతులు, ఎన్ఎస్‌పి అధికారులతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్షణమే నీరు వృథాగా పోకుండా కాలువలో పేరుకుపోయిన చిల్లచెట్లు, సిల్ట్ పూడికను తీయించాలని ఆదేశించారు. అలాగే కాలువ అంతటా తిరిగి షట్టర్లకు రిపేర్లు చేయించాలని, షట్టర్లు లేని చోట కొత్తగా ఏర్పాటు చేయించాలని, కాలువ పరివాహక ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అద్దంకి బ్రాంచ్ కెనాల్ ద్వారా ఎగువ పొలాలకు సైతం నీరు అందించాలని, పర్చూరుకు సైతం సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పోలిరెడ్డి ఎత్తిపోతల పథకంపై స్పందిస్తూ పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వచ్చే ఏడాది కల్లా కొరిశపాడు రిజర్వాయర్‌ను నీళ్లతో నింపుతామని, ఆగిపోయిన భవనాసీ రిజర్వాయర్ పనులను రీఎస్టిమేట్ చేసి పునః ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు విరిగిపోతే గత ప్రభుత్వం రిపేర్ చేయించలేక పోయిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు గేట్లు మరమ్మతులకు నిధులు కేటాయింపులు జరిపి యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే పూర్తి చేసి గుండ్లకమ్మ రిజర్వాయర్ ద్వారా 90 వేల ఎకరాలకు నీరు, ప్రజలకు తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నెస్పీ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ లలితా మహా త్రిపుర సుందరిదేవిగా అమ్మ



చీమకుర్తిలోని శ్రీహరిహర క్షేత్రంలో దసరా శ్రీదేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శ్రీ లలితా మహా త్రిపుర సుందరిదేవి అమ్మవారుగా భక్తులకు దర్శనమిచ్చారు.

# అన్నదాతల అభ్యున్నతే 'నోవా' లక్ష్యం




8 లో...

- రైతన్నల నమ్మకంతోనే దేశంలో నెంబర్ వన్ స్థానం
- సమర్థవంతంగా అన్నదాతలకు సేవలు
- రైతుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు
- 700 ప్రొడక్ట్‌లతో రైతన్నలకు నిరంతర సేవలు
- మార్కెట్లో సరికొత్త ఒరవడికి 'నోవా' నాంది
- విజయవాడ వేదికగా నోవా ఫ్యామిలీ మీట్‌లో నోవా వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి









## విద్యార్థిని సమ్మతి తండ్రి వైద్య ఖర్చులకు సాయం చేసిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ



బాపట్ల, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల శాఖ వారు బాపట్ల ఫార్మసీ కళాశాల లో 4 వ సంవత్సరం విద్యార్థిని రమేష్ సన్మతీ తండ్రి కిడ్నీ మార్పిడి చికిత్స నిమిత్తం 17,232 రూపాయల చెక్ ను చైర్మన్ డా.బి.శరత్ బోస్ చేతులమీదుగా ఎకో హౌస్ లోని మానవత కార్యాలయంలో సన్మతి కు అందించా రు.మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కో చైర్మన్ డా.పి.సి. సాయిబాబు, కన్వీనర్ గోరంట్ల శాంతారాం, డైరెక్టర్స్ వంకాయలపాటి హరిబాబు, లక్కాకుల వెంకటరావు, కందుల రమణ కుమార్, నూతలపాటి వాసుదేవరావు, ఉపాధ్యక్షులు కోలా సుబ్బారావు, కార్యదర్శి మద్దిన ప్రసన్నాంజనేయులు, కోశాధికారి చెన్నంశెట్టి కేశవులు, పంగులూరి హరిప్రసాద్, జివి, కరణం రవీంద్ర, అల్లాడి రవికుమార్ పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో ఆటో ను ఢీ కొన్న ఆర్టీసీ బస్సు. ఏపీ39 యు డబ్ల్యు 8919 నంబరు గల బస్సు గుంటూరు నుండి రేపల్లె వెళుతున్న తరుణంలో అదే మార్గంలో ప్రయాణిస్తున్న ఆటో వ్యక్తిగత ఫంక్షన్ కు ఆహారాన్ని డెలివరీ చేయడానికి పొన్నూరు వెళుతున్న క్రమంలో వెనక వైపు నుంచి డీ కొట్టడం తో అది ఒక పక్కకు తిరగబడి పోయింది. ఆటో లో డ్రైవర్ అతని సహాయకుడు మాత్రమే ఉండడం, ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆటో డ్రైవర్ అతని సహాయకునికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటన స్థలానికి వెళ్లిన చందోలు ఎస్ఐ స్వామి శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఈరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తెనాలి శ్రీలక్ష్మి విజన్ కేర్ సెంటర్ అధినేత డాక్టర్ పంచుమర్తి భాస్కర రావుచే ఉచిత నేత్ర వైద్య శిబిరము నిర్వహించబడినది. ఈ వైద్య శిబిరములో చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన సుమారు125 మందికి ఆధునిక పరికరాలతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో కొంతమందికి కళ్ళ జోళ్ళు అవసరమని తెలుపగా,మరి కొంతమంది కి శుక్లములను గుర్తించి ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచిత ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండ్.వి నాగేశ్వరరావు,హెడ్ మిస్ట్రెస్ వి.భారతి మరియు టీచర్స్,ఆండ్రూస్ సువర్తన రత్న కుమార్,ప్రిన్సిపాల్ శ్రీ చైతన్య స్కూల్ విజయవాడ,జొన్నాదుల రమేష్, వైద్య బృందం పాల్గొనినారు.ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంను నిర్వహించిన డాక్టర్ పంచుమర్తి భాస్కరరావు కు సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ వి.నాగేశ్వరరావు అభినందనలు తెలియ చేసినారు.

## ఏడు మంది పేకాట రాయుల అరెస్ట్

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం సూరారెడ్డిపాలెం గ్రామంలో గల శివారులో డంపింగ్ యార్డులో ఆదివారం పేకాట ఆడుతున్న ఏడు మంది పేకాట రాయుళ్లను పోలీసులు పట్టుకుని వారి వద్ద నుండి రూ.6,240 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. అరెస్టు చేసిన పేకాటరాయుళ్లను నేడు ఒంగోలు కోర్టుకు హాజరు పర్సనల్ ఉన్నట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.

# అశ్లీల నృత్యాలకు ఆస్కారం లేదు: డీఎస్పీ నాగరాజు




మార్కాపురం, మేజర్‌న్యూస్: దసరా, దీపావళి పండుగలు సమీపిస్తున్న వేళ పట్టణంలోని స్థానిక డిఎస్పీ కార్యాలయంలో నాగరాజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడుతూ పండుగల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అశ్లీల నృత్యాలకు ఆస్కారం లేదు. ఎక్కడైనా జూదాలు నిర్వహించినట్లు తెలిస్తే చట్టపరమైనటువంటి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ముఖ్యంగా ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అంతేకాకుండా గొలుసు కట్టు విధానం ద్వారా డబ్బులు పొందవచ్చునని చెప్పే వారి మాటలు నమ్మకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. దీపావళి సందర్భంగా వ్యాపారులు తాత్కాలిక మందుల విక్రయ అనుమతులు పొందాలని సిఐ సుబ్బారావు తెలిపారు. అనుమతి లేకుండా ఎక్కడైనా దీపావళి సామాగ్రి అమ్మకాలు నిర్వహించినా అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవటం జరుగుతుందని సిఐ సుబ్బారావు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు సిపిఎం పార్టీ సమావేశం బి.పూర్ణ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్ పాల్గొని మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని గిద్దలూరు నగర పంచాయతీలోని అన్ని కాలనీల్లో డ్రైనేజీ కాలువలు నిర్మాణం కోసం గిద్దలూరు మున్సిపల్‌కి నిధులు కేటాయించాలని గిద్దలూరు మండలంలో స్కీం వర్కర్లపై రాజకీయ వేరు దింపులు ఆపాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, నిత్యవసర అధిక ధరలు నియంత్రించాలని ,ఇసుక సమస్యను పరిష్కరించి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని, గిద్దలూరు వెలుగొండ ప్రాజెక్టు నుండి కడప జిల్లాకు గిద్దలూరు ప్రాంతం మీదుగా వెళుతున్నటువంటి కాలువలనూ గిద్దలూరు ప్రాంతానికి కూడా త్రాగునీరు, సాగునీరు ఇవ్వాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు టి.ఆవులయ్య, థామస్, రాజశేఖర్, మూర్తి, నరసింహ, నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ నైపుణ్య శిక్షణ కేంద్రం సందర్శన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 18 రకాల చేతి వృత్తులు వారికి ప్రవేశ పెట్టిన విశ్వకర్మ పథకము క్రింద ఎన్నిక కాబడిన వినియోగ దారులకు గిద్దలూరు పట్టణంలో రాచర్ల గేట్ సమీపము కృష్ణ సినిమా హాల్ ఎదురుగా ప్రారంభమైన శ్రీ టెక్నాలజీని సందర్శించి ఈ సెంటర్‌లో ప్రారంభమైన శిక్షణలు వాషర్ మాన్,బట్టల అల్లకం, కార్పెంటర్, చర్మకార మొదలైనవి ఈ శిక్షణలో ప్రావీణ్యం పొంది ఆర్థికంగా లబ్ధి పొందాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఏస్సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, గిద్దలూరు అసెంబ్లీ ఏస్సి మోర్చ ఇం ఛార్జి బండారి జయ ప్రసాద్, జిల్లా ఒబిసి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రము, యువ నాయకులు కె.కృష్ణ, సురేష్, నాయకులు పాల్గొనడం జరిగింది

# అమ్మవారికి బంగారు 'ముక్కెర'ను సమర్పించిన తమ్మన



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి, దసరా శరన్నవరాత్రులను పురస్కరించు కొని గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపా రవేత్త తమ్మన నాగభూషణరావు తనయు డు, తమ్మన వెంకట సుబ్బారావు వాసవి అమ్మవారికి బంగారు ముక్కెరను సమర్పి ంచారు. ఆదివారం దేవాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబాకు ముక్కెరను అందించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ రూ 16 వేలు విలువ కలిగిన 2.3 గ్రాముల బంగారంతో తయారు చేయించిన వస్తువును అమ్మవారికి సమర్పి చడం అభినందనీయ మన్నారు. గతంలో కూడా వీరి కుటుంబ సభ్యులు దేవాలయానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో తోడ్పాటు అందించార న్నారు. గతంలో కూడా స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో తమ్మన వెంకట సుబ్బారావు పలు వెండి వస్తువులను స్వామివారికి సమర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయి శర్మ,దేవస్థాన కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు ఉచిత అవగాహన తరగతులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ది బాపట్ల కాపు ఉపాధ్యాయ, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఇంటర్ పూర్తి చేసుకుని, డిగ్రీ, ఆపైన విద్యను అభ్యసిస్తున్న, విద్య పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న యువతి యువకులకు వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పోటీ పరీక్షల గురించి ఆదివారం అవగాహన తరగతులు అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపం నందు ఉదయం 10 గంటల నుండి సాయంకాలం ఐదు గంటల వరకు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాకి. యలమందరావు (డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్, కావలి) విచ్చేసి మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలు కు సిద్ధపడినప్పుడు, పరీక్షలు అంటే భయము కష్టము ఉండకుండా ప్రణాళిక బద్ధంగా తయారు కావాలని అన్నారు. ఇక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపు సేవా సంఘం తరపున ప్రతి సంవత్సరం అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రూ.15 లక్షల పైబడి కాపు విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేస్తున్నట్లు తెలిపారు. సూర విజయబాబు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో గురజాల శ్రీనివాసరావు, పి రాజేంద్రప్రసాద్, ఇమ్మడిశెట్టి బాలాజీ, తటపర్తి శ్రీనివాసరావు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు. ఆదిత్య కాంపిటీషన్స్ డైరెక్టర్లు కామిశెట్టి ప్రణయ్, తన్నీరు రాజ్యలక్ష్మి, అమీర్ శెట్టి శ్రీధర్, శివయ్య పాల్గొని వివిధ బ్యాంకు పరీక్షలు, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఏ పి పి ఎస్ సి, ఉపాధ్యాయ,పోలీసు ,ఎక్సైజ్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులకు విద్యార్థులు, ఉద్యోగులు ఏ విధంగా సిద్ధపడాలి ఆయా పరీక్షల విధానము, మార్కులు, సమయము, ప్రశ్నాపత్రాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డు ప్రాంతంలో ఉన్న రుక్మిణి సమత పాండురంగ స్వామి దేవాలయ ప్రాంగణము నందు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవిఅలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేక కార్యక్రమం కుంకుమార్చన కార్యక్రమం అనంతరం భక్తులచే నారికేల దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రహ దోషాలు,జనాకర్షణ, ధనాకర్షణ, శత్రు బాధలు తొలగుటకు, సకల దోష నివారణ కొరకు నారికేల దీపోత్సవ కార్యక్రమం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీ అన్నపూర్ణాదేవిగా అమ్మవారు




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పల్లెకోన గ్రామంలో వేంచేసి యున్న శ్రీబాలా త్రిపురసుందరీ దేవిని,దేవి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా నాలుగవ రోజైన ఆదివారం అమ్మవారిని శ్రీ అన్నపూ ర్ణాదేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త చక్రాల బాలసుబ్ర మణ్యం మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు అయిన ఆదివారం అమ్మవారిని శ్రీలలిత త్రిపుర సుందరీ దేవిగా ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించామన్నారు.పూజల అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## శ్రీ సాయి నాధునికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రీ సాయిబాబా106వ ఆరాధనోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ బాబా వారికి సుగంధ ద్రవ్యములతో అభిషేకం చేయడం జరిగింది.దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీ మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ మరియు వారి కుమారుడు భాను ప్రకాష్‌లు అభిషేక కార్యక్రమాల పూజలను నిర్వహించారు. పూజ చేసిన దంపతులు చందలూరి రామకోటేశ్వరరావు-శేష పద్మావతి, తూనుగుంట్ల గంగాధర్-శ్రీవాణి, అన్న దానం సుబ్రహ్మణ్య ప్రసాద్ వెంకట శివ- పార్వతి, వేల్పూరి నాగేశ్వరరావు- భారతి, కొల్లూరు వెంకట నాగర్జున-అనూష, తూనుగుంట్ల ఈశ్వర్-హారిక, పట్టంశెట్టి భాస్కరరావు భద్రకాళి,మెడతాటి రూప ఫణీంద్ర. కార్యక్రమాన్ని దేవస్థానం అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి మెంట సాంబశివరావు కోశాధి కారి బూర్లె కిరణ్ కుమార్ సహాయ కార్యదర్శి చన్నగిరి పాపారావు, పర్యవేక్షించారు.

## మహాలక్ష్మి అలంకారంలో గంగమ్మ తల్లి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: దసరా నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజున శ్రీ మహాలక్ష్మి అలంకారంలో గంగమ్మ తల్లినీ ఆలయ పూజారి మెట్టల బాలరాజు యాదవ్, పీ.విజయలక్ష్మి అలంకరించారు. ఆలయ అర్చకులు ప్రకాష్ రావు శర్మ, కామేశ్వర రావు శర్మ అష్టోత్తర సహస్ర నామ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉభయభాతలు గువ్వల శ్రీనివాసరెడ్డి, ధర్మపత్ని సాయి ప్రియ కుమార్తెలు స్నేహ జాహ్నవి కుమార్తెలు (శ్రీజాహ్నవి హైస్కూల్) వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు సిరి సంపదలు కలిగించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారి పీ.కార్తీక్, ఛైర్మన్ కే.గురు బ్రహ్మం భక్తు లకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## శాకాంబరి దేవి అలంకారంలో ఈశ్వరి దేవి



దొనకొండ, మేజర్‌న్యూస్: ఆనంద ఆశ్రమంలో ఘనంగా శరన్నవరాత్రి మహోత్స వములు నాలుగవ రోజు ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న ఈశ్వరీ దేవి అమ్మవారు శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. శ్రీ గోవింద మాంబసమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారికి పంచామృత అభిషేకాలు 18 రకాల కూరగాయలతో అలంకరణలు చేసి అష్టోత్తర శతనామావళి సామూహిక కుంకుమ పూజ లు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు వచ్చిన భక్తులకు మణి బాబు శర్మ తీర్థప్రసాదాలు అందించారు. శరన్నవరాత్రి మహోత్సవములకు వచ్చేటు వంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఏర్పాటు చేశారు.

## స్వామివారి చిత్రపటం అందుకున్న రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వెంకటేశ్వర స్వామి గుడిలో దసరా ఉత్సవాల్లో భాగంగా బండ్రెడ్డి రజని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం పూజారి స్వామి కండువా కప్పి చీర, జాకెట్, స్వామి ఫోటో రజనికి అందచేశారు.

## వివాహ వేడుకల్లో వైసీపీ ఇంచార్జి దద్దాల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అరివేముల పంచాయతీలో సంగటిభాస్కర్ మేరీల వివాహవేడుకల్లో ఆదివారం కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణయాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణ వెంట నాయకులు బి.వెంకటయ్య,సైకం ఏడుకొండలురెడ్డి, యస్.ప్రకాష్ రెడ్డి, గూడూరి బంగార్రాజు, పలువురు స్థానిక నాయకులు ఉన్నారు.

# జిల్లా నాయకులతో కలిసి పని చేస్తా కార్యకర్తకు అండగా ఉంటా: మేరుగు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం జిల్లా లోని అన్ని సమస్యలపై ఉద్యమాల ద్వారా ప్రజలకు మేలు జరిగేలా చూస్తానని అన్నారు మాజీ మంత్రి మేరుగ నాగార్జున. బాపట్ల పట్టణం వైయస్సార్సీపి కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ వైయస్సార్ అడుగుజాడల్లో నిలచి తదనంతరం జగన్ అడుగులో అడుగేస్తూ వారి ఆశీస్సులతో అనేక పదవులు పొందానని రాష్ట్రవ్యాప్తం గా పార్టీ బలోపేతం చేయ టం కోసం పూర్తిగా అంకు టిత దీక్షతో జగన్ ఆదే శాన్ని శిరసావహించి ఇంతటి వాడిని అయ్యానని జగన్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా పనిచేయుచున్నట్లుగా జిల్లాలో ఉన్న ప్రతి కార్యకర్త మనోభావాల అభీష్టంగా కార్యకర్తలకు అండగా ఉండటం నా కర్తవ్యం అన్నారు. వైయస్సార్సీపి కార్యకర్తను ఎవరిని కూడా వదులుకోనని ఒక ప్రక్క ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు మాసాలు అవినా ప్రభుత్వంచే ముఖ్య మంత్రి చేత మోసపోయిన ప్రజానీకం విలవిలలాడుతున్నారని ఎన్నికల అప్పుడు చేయలేని వాగ్దానాలు ఇచ్చే ప్రజలను మోసం చేసిన తీరు ప్రతి అంశాన్ని ప్రజలకు చేరువై జగన్ పాలన మరలా తీసుకువచ్చే విధంగా జగన్ చెప్పాడంటే ఎంత కష్టమైనా చేసి తీర్చిన తీరు మరలా ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియపరచాలని అన్నారు. ఆరు ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలేసి ఈరోజు దారుణమైన పాలన చేస్తున్నారు రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన తరువాత దాడులు అఘాయిత్యాలు అమానుషాలు వైయస్సార్సీపి క్యాడర్ని భయభ్రాం తులకు గురిచేసే తీరు చూస్తుంటే ఇది పరిపాలనేనా ప్రజాస్వామ్యం ఎటు పోతుందో రక్షించాల్సిన ముఖ్య మంత్రి ఒకపక్క భక్షిస్తుంటే దానికి ఎదురెళ్లి వైయస్సా ర్సీపి అండగా ఉంటుందని అన్నారు. గడచిన ఎన్నిక ల్లో వైయస్సార్సీపి ఓడిపోలేదు మోసపోయారని ఎక్కడి కి వెళ్ళినా ప్రజాబలం వస్తున్నారని జగన్ను చూడటా నికి వస్తున్న ప్రజలు తీరును గమనించి చంద్రబాబు తెల్లతనం బయటపడిందని అనేక రకాలైన కుట్రలో కుతంత్రాలు చేస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారని మీరు అధికారం అడ్డం పెట్టుకొని చేస్తున్నా దారుణాలు భరించలేనివని వాగ్దానం చేయకపోగా ప్రజల్లోకెళ్లే ధైర్యం లేక యంత్రా ంగాన్ని అడ్డం పెట్టుకొని దానికి బాధ్యత వహించాల్సిన మీరు మీ చేతగానితనం అర్థమయిపోయి విపక్కర పరిస్థితులు వస్తా ఉంటే మూడు నాలుగు రోజుల ముందుగానే ఎలా ఎదుర్కోవాలని సంక్షిప్తం కావాలని అన్నారు. రేపల్లెలో గత రాత్రి హత్య జరిగితే ఇప్పటివరకు కూడా కేసు నమోదు చేయలేదంటే మీ కొడుకు రెడ్బుక్ ఎంత బాగా పనిచేస్తుందో అర్థమవుతుందని ప్రజలకు మేలు చేయలేని పరిస్థితి లో ఉన్నారని స్వయానా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి లడ్డు అడ్డం పెట్టుకొని అన్య క్రాంతంగా మాట్లాడుతున్నారని చివరికి సుప్రీంకోర్టు ముట్టికా యలు వేసిన సిగ్గుతో వెంటనే రిజైన్ చేయా లని అన్ని రకాలుగా మానిక్యులేట్ చేస్తున్నారని మా పరిపాలనలో ప్రజాసంక్షేమం విరజిల్లింది వేమూరు వెళ్లి చూడండి అన్ని బ్రహ్మాండంగా కనిపిస్తుంటాయని ఉద్యోగాల ద్వారా ప్రజలకు న్యాయం చేశామని అన్ని నియోజ కవర్గ నాయకుల్ని కలుపుకు పోతామని అన్నారు. తెదేపా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించ డంలో విఫలమైందని ఇసకే కాకుండా ఏ కార్యక్రమం అయినా బ్రహ్మాండంగా జరుగుతుందని చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య క్షుడు మండల అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అమ్మవారిని పల్లకిలో ఊరేగింపు చేస్తున్న మహిళలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకంలో స్వయంభుగావెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దసరా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి విశిష్టమైన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి ప్రసాద్ శర్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈదులు చెన్నకేశవరెడ్డి మరియు వేద పండితులతో నిత్య పూజా కార్యక్రమాలు మేళ తాళాలతో వైభవంగా నిర్వహించారు. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మ వారిని మహిళలు అధిక సంఖ్యలో నిత్యం ఆరాధిస్తుంటారు ఆమెకు పసుపు కుంకుమలు పండ్లు పూలు నూతన వస్త్రములు సమర్పించి దూపదీప నైవేద్యమును చెల్లించి మహిళల పసుపు కుంకుమలు జీవితాంతం కళకళలాడుతూ ఉండాలని కోరుతూ ఈ ఆలయంలో నిత్యం పూజలు జరుగుతుంటాయి ఈ క్రమంలోనే శరన్నవరాత్రులు మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి తొమ్మిది రోజులు ఒక్కొక్క అలంకారంలో వేద పండితుల మంత్రోచ్చరణలతో మేళ తాళాలతో పూజలు జరుగుతుంటాయి. అనంతరం రాత్రి ఆలయంలోనే అమ్మవారిని ఓపీఠంపై అధిష్టింప చేసి పట్టు వస్త్రాలు కట్టబెట్టి పరిమళ పుష్పాలతో అలంకరింపజేసి గ్రామోత్సవం మేళ తాళాలతో మహిళా మండలి చేతనే



ఒక్కొక్క రోజు నిర్వహించడం చెప్పుకోదగిన విశేషం శనివారం రాత్రిరోజు అమ్మవారి గ్రామోత్సవంలో మహిళలంతా భక్తిపారవశ్యంతో కోలాటములు, నృత్యాలు ఆనందచాహాలతో ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులే కాకుండా మండలంలోని కొందరు మహిళలు స్వచ్ఛంద సేవలు చేస్తూ అమ్మవారి సేవకు ప్రాధాన్యతను ఇచ్చి ఈ కార్యక్రమంలో ఆనందోత్సాహంలో పాల్గొన్నారు. ఇందులో ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి, కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డి, ఆలయ సిబ్బంది పాలక మండలి సభ్యులు భక్తులు, మహిళలు, యువకులు, పెద్దలు, చిన్నారులు సైతం ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

# పాలస్థినాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఆపాలి

దొనకొండ, మేజర్‌న్యూస్: పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష యుద్ధాన్ని ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు కోరారు. యుద్ధం ఆపాలి, ప్రపంచ శాంతిని కాపాడాలని స్థానిక బస్టాండ్ సెంటర్లో సిపిఎం కార్యకర్తలు పాలస్తీనాకు సంఘీభావ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల నాయకులు చిరుపల్లి అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ తమ దేశంపై హమాస్ సంస్థ ఉగ్రవాద చర్యలకు పాల్పడిందని, దాని నిర్వీర్యం చేసే లక్ష్యంతో యుద్ధాన్ని ప్రారంభిస్తున్నానని చెప్పిన ఇజ్రాయిల్ గత సంవత్సర కాలంగా వేలాదిమంది ప్రాణాలు తీస్తూ ప్రపంచ యుద్ధానికి ఉసిగొలుపుతున్నదని అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 7వ తేదీన యుద్ధం ప్రారంభమైందని తెలిపారు. ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న యుద్ధం క్రమంగా విస్తరించి చుట్టుపక్కల దేశాలకు చుట్టుకున్నదని సిరియా, లెబనాన్, ఇరాన్ దేశాలు యుద్ధంలోకి వచ్చాయని ఇది మరో ప్రపంచయుద్ధంగా మారే ప్రమాదం ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు, మండల నాయకులు కర్ణ హనుమ య్య, కుందుర్తి అనిల్, కోలా కిరణ్, కే.కృష్ణ, ప్రభాకర్ కోటేశ్వర రావు చంటి, కర్ణ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




## మహేందర్ నాథ్‌కు అభినందనలు



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని దేవాంగ పురి గ్రామమునకు చెందిన శ్రీ స్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య తనయుడు చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ మద్దులూరి మహేంద్ర నాథ్‌ని కలిసి వారి ప్రజా సంక్షేమ సేవాలకు గాను అభినందనలు తెలియ జేసి, ఆయన చిత్ర పటము ను అందజేయడము జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద ఫ్రెండ్స్ వారు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గం పరిధిలోనీ తమ సమస్యలను తెలియ జేసినా వెంటనే పరిష్కారించడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ ఓబీసీ సభ్యులు, సంస్థ సెక్రటరీ డాక్టర్ నాసిక శివాజీ, కోశాధికారి పింజల శైలజ, సభ్యులు షేక్ కరీమున్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఎయిడ్స్‌పై అవగాహన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనలో భాగంగా బాపట్ల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ ఆధ్వర్యంలో హెల్ప్ టి.ఐ. నాగులు ప్పల పాడు మండల ఔట్రిచ్ వర్కర్ ఎం. మల్లేశ్వరి అధ్యక్షతన నాగులప్పలపాడు మండలం, బి నిడమానూరు గ్రామంలోని మహిళలకు గ్రామ పెద్దలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత విడనాడాలని, వారిపట్ల ప్రేమ ఆప్యాయతలు కలిగి ఉండాలని, వారికి ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై తగు సూచనలు సలహాలు ఇస్తూ వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి కృషి చేయాలని మల్లేశ్వరి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గ్రామంలోని మహిళలకు పురుషులకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, జాతీయ టోల్ ఫ్రీ 1097, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు సమాజంలో ఎదుర్కొంటున్న వివక్షత వల్ల బాధితులు తమ మనోధైర్యాన్ని కోల్పోయి భయాందోళన గురై ఆవేశం అవమానాలు భరించలేక ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని, అంతేకాకుండా మానసిక శోభకు గురై ఆ ఒత్తిడిలో తక్కువ కాల పరిమితులోనే మరణించే ప్రమాదం ఉందని ఎట్టి పరిస్థితులు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత చూపించకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఈ లు దివ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ విట్టా సుబ్బరత్నం కళ్యాణం మండపంలో శ్రీ వివేకానంద ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలకు చెందిన 1983-85-88 బ్యాచ్‌ల విద్యార్థులు నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ జీవితం లో మనం ఏ స్థాయిలో ఉన్న, మన చిన్నతనాన్ని గుర్తు చేసేది స్నేహమేనని, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసు కొంటూ ప్రతి యేటా ఆత్మీయ కలయిక ద్వారా చిన్న నాటి మిత్రులందరం ఒక చోట వేదికగా కలుసు కోవ టం చాలా ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించే మిత్రులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అశోక్ రెడ్డికి మిత్ర బృందం పూల మాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని చీతిరాల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన టీడీపీ బూత్ ఇన్చార్జ్ ముద్దార్స్ శ్రీనివాసులు మనువరాలు చి.ఆద్య పుట్టినరోజు వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాన్నారు.

## ఉభయ దేవాలయాలను దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



మార్కాపురం, మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలకు త్రిపురాంతకం క్షేత్రంలోని ఉభయ దేవాలయాలు సందర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథ శర్మ అమ్మవారి శ్రీ చక్రపీఠం వద్ద ప్రత్యేక కుంకుమ పూజలు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఈదులు చెన్నకేశవరెడ్డి శేష వస్త్రాలను బహుకరించారు. ముందుగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.

## శ్రీలలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో వల్లూరమ్మ తల్లి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లి దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఆదివారం శ్రీ వల్లూరమ్మ తల్లి శ్రీ లలిత త్రిపుర సుందర దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వల్లూరమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులైనట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ బాబు తదితరులు తెలిపారు.

## మహాత్మా గాంధీ సేవా రత్న పురస్కారాలు అందుకున్న నండూరి బ్రదర్స్




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ 155వ జయంతి మరియు,అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు సిటీ కల్చరల్ సెంటర్ నందు మనం ఫౌండేషన్ వారు నిర్వ హించిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా వేమూరు మం డలం కోడిపర్రు గ్రామానికి చెందిన నండూరి వెంకటే శ్వరరావు-ధనకుమారిల ప్రథమ కుమారుడు డాక్టర్ నండూరి కార్తీక్,కనిష్ఠ కుమారుడు నండూరి సుమన్ మహాత్మా గాంధీ శాంతి సేవా రత్న పురస్కారాలను, ఆది లాబాద్ జిల్లా మాజీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి వర్యులు సముద్రాల వేణుగోపాలచారి,రిటైర్డ్ జడ్జి బూర్గుల మధు సూదన్,మనం ఫౌండేషన్ అధ్యక్షుడు కడప గాండ్ల చక్రవర్తి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భం గా కార్తీక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నండూరి కార్తీక్ మాట్లాడుతూ నేను తమ్ముడు సుమన్ చేసిన అనేక సేవా కార్యక్రమాలను గుర్తించి మాకు ఈ పురస్కారములు అందజేసిన ప్రముఖులకు ధన్యవాద ములు తెలిపారు. ఈ కార్య క్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల కవులు,కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల వ్యవస్థపై ప్రభుత్వం పునరాలోచించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ ను తిరిగి ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వ పెద్దలు నిర్ణయం తీసు కొనవద్దని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కోరుతున్నామని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ తెలిపారు. ఆది వారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి స్థానిక ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిందని, అటువంటి వ్యవస్థ తిరిగి పునరావృతం కాకుండా చూడాలని ఆమె కోరారు. ప్రతినెల ఒక్కొక్క రికి ఐదు వేల రూపాయల చొప్పున గౌరవ వేతనం ఇచ్చినప్పటికీ,వేల కోట్ల రూపా యలు ఖర్చు అయిందని, ఆని ధులను అభివృద్ధి పనులకు వెచ్చిస్తే రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరంగా ఉండేదని ఆమె తెలి పారు. రేషన్ కార్డు కావాలన్నా, వృద్ధాప్య పెన్షన్ కావాలన్నా, ప్రతివిషయానికి, ప్రతి అవసరానికి వాలంటీర్లను ప్రజలు ఆశ్రయిం చాల్సి వచ్చేదని,అటువంటి వ్యవస్థ వల్ల ప్రజాప్రతిని ధులకు, ఎన్నుకున్న ప్రజలకు అవి నాభావ సంబంధాలు దూరమయ్యాయని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యవస్థను రద్దు చేస్తే ప్రజాప్రతినిధులకు,ప్రజల్లో గౌరవం పెంపొందుతుందని ఆమె ఈసందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# ఏలూరి ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన





- వైద్య శిబిరానికి793 మంది హాజరు
- శస్త్ర చికిత్సకు 130 మందికి రిఫర్
- ప్రజాసేవలో ఎమ్మెల్యే ఏలూరికి సాటి లేరు - వక్తలు

మార్టూరు, మేజర్‌న్యూస్: ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఉదయం ఏడు గంటలను మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం కొనసాగింది.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక ఓపికౌంటర్లు ఏర్పాటు చేశారు.ఈ క్యాంపుకు హాజరైన వారికి పురుషులకు మహిళలకు వేర్వేరుగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.క్యాంపుకు హాజరైన వారికి ప్రత్యేక వైద్య బృందం రక్త,బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి 793 మంది హాజరు కాగా 130 మందిని శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ,మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, రంగయ్య చౌదరి,కామేపల్లి హరిబాబు, కామినేని జనార్ధన్,బేతపూడి సురేష్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సేవలందించడంలో ఎమ్మెల్యే ఏలూరికి సాటి లేరన్నారు. ప్రతి ఒక్కరికి కంటి వైద్య శిబిరం ద్వారా సేవలందిస్తూ కంటి వెలుగు ప్రదాతగా ఎమ్మెల్యే ఏలూరి నిలిచాడన్నారు. గత15 ఏళ్లుగా రాజకీయాలకతీతంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ లక్ష మందికి కంటి వైద్య శస్త్ర చికిత్సలు అందించేలా నిరంతరం క్యాంపులు నిర్వహించి చికిత్సలు చేయిస్తున్నారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు అడుసు మల్లి శ్రీనివాసరావు, కృష్ణయ్య,అనీల్, సుధాకర్, విష్ణు,గోరంట్ల శ్రీను పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి ప్రకాశం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా డాక్టర్ లక్ష్మి లలిత్ సాగర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ సి ఎం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షోభంలో సంక్షేమం చూపించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్య సంరక్షణకై ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో 60 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. అత్యవసరంగా పదిమందికి కంటి ఆపరేషన్ అవసరమని వారికి వెంటనే కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. మెడికల్ క్యాంపు వద్దకు వచ్చిన ప్రజలను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు కొరకు వచ్చిన ప్రజల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి కోటేశ్వరరావు, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు నెమిలయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత నేరస్థులే దారి దోపిడీ దొంగలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం దారి కాసి ప్రయాణికులను బెదిరించి దొంగతనం చేసే గ్రూపులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు, ఒకరు పరారీలో ఉన్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీడీవో జగదీష్ నాయక్ ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30న మద్దిరాలపాడు గ్రామానికి చెందిన పెదపూడి పాలెం రాజు ఇచ్చిన ఫిర్యా దు మేరకు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని, ఫిర్యాదు దారుని వద్ద నుండి అర్ధరాత్రి కడవకుదురు రైల్వే గేట్ సమీపంలో బెదిరించి అతని ప్లాటినా బైక్‌ను, మొబైల్ ఫోను దొంగిలించుకొని పోవడం జరిగిందని అన్నారు ఈ కేసును చేధించడంలో చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు తన సిబ్బందితో గాలింపులో భాగంగా ఈ నెల 5న బైపాస్ రోడ్డులోని గాయత్రి బిర్యాని పాయింట్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి విచారించగా, ఈ పాత నేరస్తులే ముద్దాయిలుగా నిర్ధారించడం జరిగింది అన్నారు. వీరిలో ఏ1 షేక్ మదర్ పై 29 కేసులు, ఏ2 దేవరకొండ మదన్ సాయిపై 2 కేసులు, ఏ3 చేగుడి ఆనంద్ బాబు పై 11 కేసులు, ఏ4 శీలం వంశీకృష్ణ పై 2 కేసులు, పరారీలో ఉన్న ఏ5 సైదా పై 15 కేసులు ఉన్నాయని ఇదివరకే వీరు జైలుకు వెళ్లి వచ్చిన వారన్నారు. వీరి వద్ద నుంచి 5 బైకులను, 22 మొబైల్ ఫోన్లను, ఒక ట్యాబ్‌ను, రూ.5800 నగదు తో కలిపి మొత్తం రూ.4,13,000లు విలువ చేసే వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ రైడ్‌లో పోలీసు సిబ్బంది షేక్ బాజిత్, బి.అచ్చయ్య, జి.ప్రసాద్, ఎం.బలరామయ్య, పి.శ్రీనివాసరావు, జి.దయానంద, ఆర్ శివకుమార్, వి.సాయి కృష్ణలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటిన్‌కు రూ.25 వేలు విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నిర్వహించుచున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు ఎస్పీబీఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె.పి.గురువయ్య తన వంతు సహకారంగా రూ.25వేల చెక్కు ద్వారా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి అందచేశారు.

# ఎమ్మెల్యే దామచర్లను కలిసిన నూతన మైనింగ్ డిడి రాజశేఖర్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాకు బదిలీపై వచ్చిన మైనింగ్ డిడి బి.రాజశేఖర్, ఒంగోలు ఆర్డీవో కే.లక్ష్మి ప్రసన్నలు ఆదివారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను కలిశారు. ఒంగోలులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించుకున్నారు.



## శ్రీ హిమవంతిని దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయములో 53వ దేవి శరన్నవరాత్రి మహోత్సవ సందర్భంగా నాల్గవ రోజు ఆదివారం విశేషపూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శ్రీ హిమవంతిని దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను పాలకమండలి చైర్మన్ ఊటుకూరు రామకోటేశ్వరరావు నేతృత్వంలో సభ్యులు పర్యవేక్షించారు.

## శాఖాంబరీ అలంకరణలో పెద్దమ్మతల్లి



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు ఆదివారం అమ్మవారిని శాఖాంబరీగా వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు గురుచెన్నకేశవ ఆచారి అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం హోమ పూజలు నిర్వహించి మహానైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఉభయదాతలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి:గొట్టిపాటి



దర్శి, మేజర్‌న్యూస్: తాగు నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని దొనకొండ మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి వచ్చినదర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, మాజీ శాసనసభ్యులు పాపారావు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లకు నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కవలకుంట్ల గోవిందప్రసాద్ మాదిగ ఆదివారం వినతి పత్రము అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎంఎస్ఎం ఈ పార్క్‌ను అభివృద్ధి చేయాలని మండలంలో ఉపాధి లేక యువత ఇబ్బందుల ఎదుర్కొంటున్నారని యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మాదిగల అభివృద్ధి కోసం మండలంలో పారిశ్రామిక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు, డప్పు కళాకారుల పోరాట సమితి కార్యకర్తలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి అలంకరణలో శ్రీ కనకదుర్గాదేవి



కొరిశపాడు మేజర్‌న్యూస్: మండలంలోని మేదరమెట్ల గ్రామంలోని మిద్దెల డొంక వద్దగల శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజు ఆదివారం ఉదయం నుంచి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ లలితా త్రిపురసుందరీ రూపంలో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

## 'వృద్ధాప్యం' దేవుడిచ్చిన వరం

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల సినియర్ సిటిజన్ కార్యాలయంలో 34వ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణమూర్తి మాట్లాడుతూ వృద్ధాప్యం దేవుడిచ్చిన వరమని వృద్ధులను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వృద్ధులకు ప్రత్యేక రాయితీ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాగవీరభద్రాచరి, హరిహరవు, వెంకటేశరరెడ్డ్, బ్రహ్మానందరెడ్డి,



తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా యూనిట్ ఎన్నికలు ఆదివారం కార్యాలయంలో జరిగాయి. అధ్యక్షులుగా ఎం. వెంకటేశ్వర రావు, కార్యదర్శిగా వి.శివచంద్ర కుమార్, కోశాధికారిగా ఆర్. జయరావు ఎన్నికైయ్యారు.

ఈ ఎన్నికలకు కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. రవిప్రకాష్ రావు, యం.సి.కాశన్న ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.ఎస్ఎన్ శ్రీనివాస్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.సాయి కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ.రవి కుమార్, ఉపాధ్యక్షులు యం.శ్రీమన్నారాయణ, యస్.పాపారావు, ప్రకాశం జిల్లా ఏపిఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు శరత్ బాబు, కార్యదర్శి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేతి వ్రాత పోటీలు విజేతలకు బహుమతులు



అద్దంకి,మేజర్‌న్యూస్: పట్టణంలోని బంగ్లారోడ్‌లో గల శాఖా గ్రంథాలయం వద్ద చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చేతి వ్రాత పోటీలు ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో 30మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జ్యోతి చంద్రమౌళి న్యాయ నిర్ణీతగా వ్యవహరించినారు. రిటైర్డ్ ఆర్జెడి ఉబ్బా దేవపాలన గ్రంథాలయానికి 400 పుస్తకాలను, స్టీల్‌బుక్ రాక్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమం నిర్వహించుటకు సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వీర్రాజు హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ జి.రమేష్ పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో 'చదవడం - మాకిష్టం'



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పర్యవేక్షణలో 'చదవటం- మా కిష్టం' కార్యక్రమం నిర్వహించారు. పుస్తకాలతో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగింది. పిల్లలతో పుస్తక పఠనం చేయించిన తదుపరి పిల్లలతో కథలు చదివించడం, కథలు చెప్పించారు. తదుపరి జాలాది మోహన్ (కవి,రచయిత, వ్యక్తిత్వ వికాసకులు) పిల్లలకు పంచతంత్రం కథలు, మోటివవేషన్ కథలు చెప్పటం జరిగింది. అనంతరం చెస్, లూడో గేమ్స్ ఆటలు ఆడించటం జరిగింది. ఈ సంధర్భంగా ఉపగ్రంథపాలకురాలు మాట్లాడుతూ పుస్తకాలు చదవటం వలన మానసిక వికాసం కలుగుతుందని, చిన్నారులకు విద్యతో పాటు కొంత సమయం గ్రంథాలయంనకు వచ్చి పుస్తకాలు చదివేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉందని, పిల్లలలో పుస్తక పఠనం అలవాటు చేయాలని, పుస్తకాల పైన ఆసక్తి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, పి.ఇమ్మాను యేలు, పాఠకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు ఇంటర్ షిప్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం గిద్దలూరులో కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు సమగ్ర శిక్షణ టైమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలోఫుడ్ ప్రాసెసింగ్ వృత్తి విద్య ఇంటర్ షిప్ కార్యక్రమంలో బుధవారం నుండీ ప్రారంభించారు. దసరా సెలవులలో విద్యార్థిని లకు ఈ కార్యక్రమం శిక్షణ టైమ్స్‌లో భాగంగా పలు బేకరీలలో వృత్తి విద్యను నేర్పించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ సత్యవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ సత్యవతి, ఉపాధ్యాయురాలుగా ఎం.నాగరత్నం పాల్గొంటారు. శిక్షణ ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఈ రంగంలో కెరియర్‌ని వినియోగించుకోవాలని అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను పొందుతారని అధికారులు తెలిపారు.

## జర్నలిస్ట్ ఉప్పాల శ్రీనివాసరావుకు యూనియన్ ఆర్థిక సాయం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉప్పాల శ్రీనివాసరావుకి అనారోగ్యానికి గురైన కారణంగా యూనియన్ సభ్యులు ఉప్పాల శ్రీనివాసరావును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని యూనియన్ తరపున 5000 రూపాయలను అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బొద్దుకూరి ధనరాజ్, సభ్యులు మురళి,భాష,రాము,సాగర్, నారాయణ, ప్రసాద్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా ఏడుకొండలరెడ్డి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్ట్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా కర్లపాలెం కి చెందిన దొంతి రెడ్డి ఏడుకొండలు రెడ్డి సాక్షి రిపోర్టర్‌ను నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యరమల కిషోర్ రెడ్డి విజయవాడలో ఈ రోజు ప్రకటించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మా ట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమ స్యపై జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడు తూ అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల అందించాలని వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు రాయితీతోపాటు ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీపీ షుగర్ వైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం రామకృష్ణ సేవా సమితిలో పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్, తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ షుగర్ వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్‌రావు పాల్గొని 100 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు అర్ వెంకటేశ్వర్లు, జిడు గు వెంకటేశ్వర్లు, బాల కోటేశ్వరరావు,శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

# శ్రీ చాముండేశ్వరిదేవిగా వాసవి అమ్మవారు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేవిశరన్నవ రాత్రి మహోత్సవాలలో భాగంగా 4వ రోజైన ఆదివారం శ్రీ వాసవిమాత అమ్మవారు శ్రీ చాముండేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు సాక్షాత్కరించింది. అమ్మవారికి పూజలను శిరం పూర్ణచంద్రరావు- పద్మావతి, పులికొండ మల్లికార్జునరావు-సీతారత్నం, తూనుగుంట్ల ఉమామహేశ్వరరావు-కన్యాకుమారి, మద్దుల యజ్ఞ నారాయణ-లక్ష్మి పద్మజ,బూర్లే బదరీ వెంకట కృష్ణ కుమార్-వెంకట పద్మావతి,కోట తాండవ కృష్ణ-లక్ష్మి వెంకట నళిని కుమా రి,చీదెళ్ల ఉమామహేశ్వరరా వు-శ్రీదేవి మరో 15 మంది దం పతులు పూజలు నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకు లు వల్లూరి చరణ్ సాయి శర్మ భక్తులచే పూజలు జరిపిం చారు. అమ్మవారికి అలంకా రాలను చెరుకుపల్లి వాస్తవ్యులు విస్సంశెట్టి మోహనకృష్ణ అమ్మవారికి అలంకారా లు చేయిం చారు.శిరం పూర్ణచంద్ర రావు పద్మావతి, నంబూరు నాగభూ షణరావు కృష్ణకుమారి దంపతులతో పాటు విస్సంశెట్టి మో హన కృష్ణ ప్రసాద ద్రవ్యాలను అందించారు. లక్కీడిప్ ను భట్టిప్రోలు గ్రామానికి చెందిన కోట మురళీకృష్ణ స్పాన్సర్ చేశారు. రాత్రి 7 గం టలకు తూనుగుంట్ల చాముం డేశ్వరి, కోట సంధ్యారాణి ఆర్గనైజింగ్ లో శ్రీ పద్మావతి శ్రీని వాస భజన మండలి భట్టిప్రోలు వారిచే శ్రీ వాసవి అమ్మవారి సంకీర్తనలు కోలాటం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమా లను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయి బాబా, గౌరవ అధ్యక్షులు మానేపల్లి చిన బుచ్చ య్య, కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర,కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు,కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయండి




ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు మంగళగిరిలో ప్రభుత్వం అందించిన విధంగా భట్టిప్రోలు లోని చేనేత కార్మికులకు పరిహారం అందించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ, సత్యనారాయణ లు కోరారు.

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అధిక వర్షాలు వలన ఉపాధిని కోల్పోయి చేనేత కార్మికులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ సోమవారం భట్టిప్రోలు మండల తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఏఐటియుసి)రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం(సిఐటియు) బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ లు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక ఏఐటియుసి కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ ఇటీవల కురిసిన అధిక వర్షాలకు చేనేత కార్మికుల మగ్గాల గుంటల్లో కి నీరు చేరడంతో కార్మికులు పనులు కోల్పోయి ఆర్థికంగా నష్టపోవడం జరిగిందని వారన్నారు. వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు మంగళగిరిలో ప్రభుత్వం అందించిన విధంగా భట్టిప్రోలు లోని చేనేత కార్మికులకు పరిహారం అందించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ, సత్యనారాయణ లు కోరారు.ఈ సమావేశంలో చేనేత నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు,కొడాలి రామ కోట్టేశ్వరరావు,ఏఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీదేవి అలంకరణలో త్రిముఖదుర్గాంబ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో విజయదశమి పండుగ సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాలుగవరోజు శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారిని గాయ త్రీదేవిగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారికి కాలభైరవేశ్వరస్వామి,నగరేశ్వరస్వామివార్లకు పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని గాయత్రీదేవి అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు కె.వెంకటనరసయ్య, పి.రామ్మూర్తి అధ్వర్యంలో అర్చకబృందం వివిధ హోమపూజలు నిర్వహించి అనంతరం నైవేద్యం సమర్పించారు. ఈ పూజా కార్యక్ర మంలో పలువురు ఉభయదాతలు,భక్తులు పాల్గొని అమ్మవారు స్వామివార్లను దర్శించుకుని పూజలుచేసి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పూజాకార్యక్ర మంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి, ఉభయదాతలు యం.శ్యామసుందరరాజు, తిరుపతిరాజు, దేవస్థానం అర్చకులు, పలువురు భక్తులు, సిబ్బంది పాల్గొ న్నారు.

# ఆటోలో పోగొట్టుకున్న డబ్బులు అప్పగింత




టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆటోలో పోగొట్టుకున్న డబ్బు లను తిరిగి బాధితుడునకు పోలీసులు అప్పజెప్పిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారము సంతనూతలపాడు మండలం గొర్లమెట్ట గ్రామానికి చెందిన మద్దినేని వెంకటేశ్వర్లు ఆదివారం ఉదయం రూ.85వేలు నగదుతో పాటు ఒక వెండి గొలుసు తీసుకుని టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలో తన కుమార్తె వద్దకు వచ్చినట్లు తెలిపారు. కుమార్తె వద్దకు వచ్చిన వెంకటేశ్వర్లు తిరిగి గొర్లమెట్ట గ్రామానికి వెళ్ళటానికి జమ్ములపాలెం నుండి టంగుటూరు కు ఆటోలో వచ్చినట్లు తెలిపారు. టంగుటూరులో ఆటో దిగిన వెంకటేశ్వర్లు తన సంచిలోని నగదు లేకపోవడంతో టంగుటూరు పోలీస్ స్టేషన్కు వచ్చి హెడ్ కానిస్టేబుల్ వెంక ట్రా వుకు జరిగిన విషయం తెలిపినట్లు తెలి పా రు. వెంటనే స్పందించిన హెడ్ కానిస్టే బుల్ వెంకట్రావు టంగుటూరు ట్రంకు రోడ్డులో ఆటో వాళ్ళని విచారిం చగా బాధి తుడు వెంకటేశ్వర్లు ఆటో ఎక్కిన చోటనే నగదు పోగొట్టుకొనగా ఆ నగదును త్వరిత గతిన రాబట్టి నగదు పోగొట్టుకున్న వెంకటేశ్వర్లకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వి, నాగమల్లేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై నాగమ ల్లేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్ వెం కట్రావును అభినందిం చారు. పోగొట్టుకున్న డబ్బులు తిరిగి తనకు అప్పగించిన ఎస్సై నాగమల్లేశ్వరరా వుకు, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావుకు బాధి తుడు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# మండుతున్న ఎండలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: వర్షాకాలంలోనూ ఎండలు మండిపోతున్నాయి. ఎండలు తలపించే విధంగా ఉలవపాడులో రెండు వారాలుగా ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. ఉలవపాడులో ఆది వారం 34శీ సెల్సియస్ నమోదైంది. ఎండలు మండు తుండటంతో ఉదయం 10:00 గంటలు దాటితే ప్రజలు వీధుల్లో కనిపించడంలేదు. సాయంత్రం 5గంటల వరకు ఎండ వేడిమి కొనసాగుతోంది. సాధారణంగా అక్టోబర్ నెలలో వాతావరణం చల్లగా ఉండి, ఆకాశం మేఘావృతం అవుతుంది. ఇందుకు భిన్నంగా ఈసారి ఎండలు మండిపో తున్నాయి.

## 60 మందికి చెవి ముక్కు గొంతు వైద్య పరీక్షలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో బాపట్ల అన్వర్ ఈ ఎన్ టి క్లినిక్ వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ ఎండి ఫైరోజ్ అన్వర్ పాల్గొని 60 మందికి వైద్య పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఫైరోజ్ అన్వర్ మాట్లాడుతూ గొంతు ద్వారా చెవి ముక్కుకు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.చెవి ముక్కు, గొంతులో ఏదైనా సమస్య వచ్చినప్పుడు డాక్టర్ ను సంప్రదించాల న్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్య క్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు ,తునుగుంట్ల లలిత బాబు ,జిడుగు వెంకటేశ్వర్లు,వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని ప్రతి హిందువు ఆచరించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్క హిందువు తెలుసుకోవాలని సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ నందిపాటి శివనాగమ ల్లేశ్వరావు అన్నారు.కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా శివనాగమల్లేశ్వరావు మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీన నిజాంపట్నంలో గ్రామ ధార్మిక జట్టు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారక్ అక్కల సుబ్బారెడ్డి, సబ్ డివిజన్ కన్వీనర్ మోపిదేవి శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యారావు కుటుంబానికి ఆర్థిక సాయం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం మేకలవారి పాలెంకి చెందిన మేకల మాణిక్యారావు మరణించారు. పేరలి నరసయ్య , తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణ మూర్తి సహాయ సహకారంతో కర్లపాలెం మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు ,గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5000 అందజేశారు.ఈ కార్యక్రమంలో కాగిత విజయ రాజు, దేవరంపాటి రాజా, మద్దిబోయిన బుల్లియ్య, జోగి సురేష్, జోగి రాజేష్, దాసరి రత్నరాజు,జోగి ఇశ్రాయేలు, షేక్ జాని భాషా,షేక్ సుభాని ,జోగి బోజేష్, గేరా రవి, మల్లెల పీటర్ పాల్, గొర్రిముచ్చు బాలకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలువురు కార్యకర్తలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలువురు కార్యకర్తల కుటుంబాలను ఆదివారం పరామర్శించారు వెళలచెరువు గ్రామానికి చెందిన చింతల తిరుపతయ్య ఇటీవల మెదడుకు శాస్త్ర చికిత్స చేయించుకోగా ఆయనను పరిమర్శించారు అదే గ్రామానికి చెందిన పమిడి నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం ఇటీవల మృతి చెందిన రవి కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు మక్కెన వారి పాలెం గ్రామానికి చెందిన దండ సుబ్బారావు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని అజయ్ గ్రామానికి చెందిన పచ్చవ హనుమంతరావు కాలం చేయగా వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమాలలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మక్కెన జగదీష్ గోరంట్ల ఎల్లమంద మెడికల్ షాపు శ్రీను గోరంట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కార ప్రదానోత్సవం

అద్దంకి మేజర్న్యూస్: పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్టు, మైనంపాటి వీరరాఘవశర్మ మెమోరియల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కార ప్రదానోత్సవం కార్యక్రమం స్థానిక మారంవారి సేవాసదన్ నందు ఆదివారం జరిగింది. సభాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ ఉపాధ్యాయుల పాత్ర మరియు ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం విద్యనే కాక, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను కూడా బోధిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. డా.యు.దేవపాలన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంలో మార్పు తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని ప్రశంసించారు. వారు విద్యారంగంలో చేస్తున్న సేవలను గుర్తించి ఈ రకమైన పురస్కారాలు ఇవ్వడం ఎంతో గర్వకారణమని చెప్పారు. పురస్కార ప్రదాత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ పురస్కార గ్రహీతలు చేసిన కృషి అనిర్వచనీయమని, వారి సేవలను స్మరించుకుంటూ ఈ పురస్కారాలు ప్రదానం చేస్తున్నామని అన్నారు.వేములకొండ హనుమంతరావు, గుడిపూడి



అంజయ్య, యర్రమోతు వీరస్వామి, నిమ్మరాజు నాగేశ్వరరావు గార్లను పురస్కార ద్రవ్యం, నూతనవస్త్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మల్లాది శ్రీనివాసరావు, తవనం వెంకటరావు, డి.వి.యం.సత్యనారాయణ లు సమాజంలో ఉపాధ్యాయుల పాత్రను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# రామానంద సరస్వతి సహకారంతో తాగునీటి ట్యాంకర్ల బహుకరణ

చీరాల (రూరల్), మేజర్న్యూస్: మండలంలోని వాడరేవు, ఇతర సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో తాగునీటి సరఫరా కోసం వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15లక్షల విలువైన ఒక ట్రాక్టర్, ఒక్కొక్క టాంకర్ పదివేల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు నీటి ట్యాంకర్లను స్వామి రామానంద సరస్వతి చేతుల మీదుగా శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్యకు అందజేశారు. తొలుత ఆశ్రమం ఆవరణలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టాంకర్లకు సంబంధించిన ట్రాక్టర్ తాళాలను శాసనసభ్యులు మద్దులూరి మాల



కొండయ్యకు స్వామి రామానంద సరస్వతి అందజేశారు. తాగునీటిని నింపిన టాంకర్ల ద్వారా వాడరేవు గ్రామంలో ప్రజలకు నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చేందుకు స్వామి వారి సహకారం అభినందనీయమని అన్నారు. గతంలోనూ సముద్ర తీర ప్రాంతంలో పర్యాటకుల రక్షణ కోసం బీచ్ బైకులు, వాచ్ టవర్ల ఏర్పాటుకు స్వామివారి చేసిన సహకారాన్ని గుర్తు చేశారు. ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో వాడరేవు పంచాయితీ అధికారులు, ఆశ్రమ మేనేజర్ నారాయణ సురేష్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేష పూజలు

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత ఫలాభిషేకం పూజలు దేవస్థానం ప్రధాన అర్చకులు యం.సత్య నారాయణశర్మ ఆధ్వర్యంలో అర్చకబృందం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ఇతరదేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో విశేషాలంకరణ చేసి పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలోని గోశాలలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులతో స్వామివారికి మేళతాళాలు భక్తుల నామస్మరణలతో మహానైవేద్యం సమర్పించి అనంతరం పూజలుచేసి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కె.చినఆదినారాయణ, మాజీ ఎంపిపి టి.పి.అల్లూరయ్య, మాజీ వైస్ ఎంపిపి



బొబ్బూరి ఆర్.రమేష్, జిల్లాషీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి,నాయకులు బి.నారాయణరెడ్డి, తెలుగుయువత చెరుకుపల్లె వెంకటరెడ్డి, టియల్ నారాయణ, పోకల మాలకొండయ్య, స్థానికులు కె.వెంకటరావు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# బొప్పరాజుకు ఘన స్వాగతం పలికి ఇంచార్జ్ ఆర్ఐ సుబ్బారావు

పొదిలి, మేజర్న్యూస్: పొదిలిలో ఏపీ అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లును ఇంచార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిలారి సుబ్బారావు ఆదివారం ఘన స్వాగతం పలికారు. కర్నూల్ లో ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తూ మార్గ మధ్యంలోని పొదిలిలో కొంతసేపు ఆగారు. ఇన్చార్జి ఆర్ఐ కె సుబ్బారావు జేఏసీ చైర్మన్ ను ప్రత్యేకంగా అభినందించి పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయన చర్చించారు. ఆయనను కలిసిన వారిలో వీఆర్వో నారాయణ తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ పై దాడి



పొదిలి మేజర్ న్యూస్ : మాజీ సర్పంచి ఓంకర్ పై దాడి జరిగిన సంఘటన శనివారం రాత్రి 11 గంటల సమయంలో చోటుచేసుకుంది పొదిలి బ్యాంక్ కాలనీ మధురానగర్ లో రాత్రి బైక్ పై ఇంటికి వెళుతున్న సమయంలో మాదిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ ఓంకార్పై గుర్తుతెలియని వ్యక్తుల ఇనుప రాడ్లతో దారుణంగా దాడి చేశారు రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న మాజీ సర్పంచ్ ఓంకార్ పై దాడి జరుగుతున్నప్పుడు స్థానికులు చూసి కేకలు వేయడంతో అక్కడి నుంచి నింధితులు పరారయ్యారు వెంటనే హుటాహుటిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో మాజీ సర్పంచ్ ఓంకార్కి తీవ్ర గాయాలు అయ్యాయి పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంగోలు ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు అక్కడ కూడా చికిత్స సరిగా లభించకపోవడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు హాస్పిటల్ కు తీసుకెళ్లారు పోలీసులు కేసు నమోదు చేసుకొని రాజకీయ కోనమా లేక రియల్ ఎస్టేట్ వ్యాపారం సంబంధించి దాడి జరిగిందా లేక ఆర్థిక లావాదేవీల కారణమా అంటూ అనే పోలీసులు విచారణ చేపట్టారు కేసు నమోదు చేసుకుని మాజీ సర్పంచ్ ఓంకార్ పై జరిగిన దాడికి పాల్పడిన నిందితుల్ని వెంటనే అరెస్ట్ చేస్తామని ఎస్సై వేమన తెలిపారు.

# కనీస వేతనాలు అమలుపై నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి

– వినుకొండ రాజారావు –




ఒంగోలు, మేజర్న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అసంఘటిత, సంఘటిత రంగాల కార్మికులకు కనీస వేతనం 1035 రూపాయలు పెంచడం కార్మిక లోకానికి తీపి కబురు అని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వినుకొండ రాజారావు అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్ డబ్ల్యూస్, సిపిడబ్ల్యుయస్ యూనియన్ ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్షుడు మల్లికార్జున్ ఆధ్వర్యంలో కనిగిరిలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వినుకొండ రాజారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం 1035 రూపాయలుగా ప్రకటించడం, హర్షించదగ్గ విషయమని వివిధ స్కీమ్స్ కింద పనిచేస్తున్న కార్మికులందరికీ వర్తించే విధంగా కనీస వేతనాలు అమలు నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జునరావు ఉపాధ్యక్షులు ప్రసంగి, జిల్లా సభ్యులు వేణు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రోజు రోజుకి రెచ్చిపోతున్న దుండగులు



కంభం మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక గణేష్ నగర్ లో ఆరు తులాల బంగారం 5000 రూపాయలు నగదు చోరీ. గణేష్ నగర్ లో నివాసం ఉంటున్న రాజు అనే వ్యక్తి అతను భార్యతో కలిసి గిద్దలూరు మండలం దేవనగరం అనే గ్రామానికి ఒకటోవ తేదీన వెళ్లి తిరిగి ఐదవ తేదీన సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా తలుపును పగలగొట్టి ఇంటి లోపల ఉన్న బీరువాలో ఆరు తులాల బంగారం 5000 రూపాయలు నగదును



గుర్తుతెలియని దుండగులు అపహరించుకున్నారని గమనించిన ఇంటి యజమాని వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి, సీఐ మరియు ఎస్ఐ క్లూస్ టీమ్ రంగంలో దిగి వేలిముద్రల ను సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 8న ఒంగోలుకు మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 8వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 9.30 గంటలకు నగరంలోని రామ్ నగర్ 2వ లైన్‌లో ఉన్న మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉంటారు. 11 గంటలకు ప్రకాశం భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు 'స్వర్ణాంధ్ర ఏ 2047' సంబంధించి విధ్య-నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, పర్యావరణ సుస్థిరత, సంఘం, సామాజిక అబివృద్ధి, ఆర్ధికాభివృద్ధిపై జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టరుతో జరుగు జిల్లా స్థాయి విజన్ సంప్రదింపులు, సలహాల సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1కి మాగుంట కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## శ్రీ మీనాక్షి దేవి అలంకరణలో అనఘాలక్ష్మి అమ్మవారు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోనే గాంధీ బొమ్మ సెంటర్ నందుగల ధన్వంతరి దత్త పాదుకా క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రాజు ఆదివారం అనఘాలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ ధన్వంతరీ దత్తాత్రేయ స్వామి వారికి శ్రీ ఉమా సహిత సచ్చి దానందేశ్వ రస్వామి వారికి క్షీరాభిషేకం, ప్రాతఃకాల షోడశోపచార పూజ, మాధ్యాహ్నిక షోడశోపచార పూజ, మహానివేదన నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం శ్రీ చక్రసహిత శ్రీ అనఘాలక్ష్మి అమ్మవారికి, ప్రదోషకాలార్చన, షోడశోపచార పూజ, శ్రీలలితా సహస్రనామం, త్రిశతి, దేవి ఖడ్గమాల పారాయణ సామూహిక కుంకుమార్చన,రాత్రి 9 గంటలకు నివేదన, నీరాజన మంత్రపుష్పం, శ్రీ దత్త కాగడ హారతి, ఊంజల సేవ, తీర్థ ప్రసాద వితరణ జరిగాయి.

ఉత్సవాలలో నాలుగవ రోజు అనఘాలక్ష్మీ అమ్మవారిని శ్రీ మీనాక్షి దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.







# సైనిక ఉద్యోగుల సంక్షేమానికి కృషి

**సైనిక్ భవన్, స్థూపం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం**

**92వ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశం కోసం ప్రాణాల ర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఆదివారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో 92వ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ డే వేడుకల్లో దామచర్ల ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులె వెంకటేశ్వర్ల సభకు అధ్యక్షత వహించారు. జరిగిన సభలో దామచర్ల మాట్లాడుతూ సైనికుల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

ఒంగోలులో సైనిక్ భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా అమరవీరుల స్థూపం ఏర్పాటుకు చర్యలు తీసుకొని నెలకొల్పుతామన్నారు. దేశ రక్షణలో సేవలందించే సైనికులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘ నేతలు పాల్గొన్నారు.

# అమ్మవారికి ఎమ్మెల్యే దామచర్ల ప్రత్యేక పూజలు





ఒంగోలు, మేజర్‌న్యూస్:

నగరంలోని 17వ డివిజన్‌లోని రామ్ నగర్ 10వ లైన్‌లో దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుండి మండల పరిధిలోని బొద్దులూరివారిపాలెం గ్రామంలో చప్పిడి శేషయ్య గంగమ్మ కొలుపులు సందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ముందుగా నిర్వహకులు దామచర్లకు సాదర స్వాగతం పలికారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అన్నదాతల అభ్యున్నతే 'నోవా'లక్ష్యం

- ఒక్కడితో మొదలై వేల మందితో ముందుకు
- రైతన్నల నమ్మకంతోనే దేశంలో నెంబర్ వన్ స్థానం
- సమర్థవంతంగా అన్నదాతలకు సేవలు
- నమ్మకం విశ్వాసంతోనే అత్యున్నత స్థాయికి
- రైతుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు
- ఎదిగనే కొద్ది ఒదుగుతూ ముందుకు సాగుతున్నాం
- మార్కెట్లో కొత్త వరవడికి నోవా నాంది
- అందరి భాగస్వామ్యంతోనే ఉన్నత లక్ష్యాల వైపు
- 700 ప్రోడక్టతో రైతాంగానికి నిరంతర సేవలు
- విజయవాడ వేదికగా నోవా ఫ్యామిలీ మీట్‌లో నోవా వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి




పర్చూరు, మేజర్‌న్యూస్: అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా నోవా అగ్రి గ్రూప్ రైతన్నలకు నిరంతరం సేవలందిస్తుందని నోవా వ్యవస్థాపకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం విజయవాడ ఫార్చ్యూన్ మురళి హెూటల్ వేదికగా నోవా ఫ్యామిలీ మెంట్ కన్నులు పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫౌండర్ ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగించారు. ఒక్కడితో మొద లైన నోవా అగ్రి గ్రూప్ నేడు వేలాదిమంది ఉద్యోగులతో వేలాదిమంది డీలర్లతో దేశ వ్యాప్తంగా అన్నదాతల మన్ననలు పొందుతూ అగ్ర భాగాన్ని నిలిచిందన్నారు. ఒక నమ్మకం ఒక విశ్వాసం నిబద్ధతే ప్రామాణికంగా అనునిత్యం అన్నదాతల అభివృద్ధిని కాంక్షిస్తూ అన్నదాతల మదిలో నోవా నిలిచిందన్నారు. దేశంలో నెంబర్ వన్ స్థానంలో నోవా నిలవడానికి అందరి ఐక్యత సమన్వయం రైతుల నమ్మకమే కారణం అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా అన్నదాతల అవసరాలకు అనుగుణంగా పంట ఉత్పత్తులను తయారు చేస్తూ రైతన్నల జై జైలు అందుకుంటుందన్నారు. అన్నదాతల కష్ట సమయంలో నూతన ఉత్పత్తులను తయారు చేసి వారికి అండగా నిలిచి సమర్థవంతంగా సేవలందించిన ఘనత నోవా దేవనన్నారు. అన్నదాతల నమ్మకమే పెట్టుబడిగా దేశంలోనే అన్ని రాష్ట్రాలలో ప్రత్యేక గుర్తింపు సాధించామని దీనికి ప్రధాన కారణం నోవా ఉత్పత్తుల అద్భుత పని తీరే అన్నారు. రైతన్నల మన్ననలు పొందుతూ భవిష్యత్తులో కూడా నిరంతరం రైతాంగానికి సేవలందిస్తూ ఇదే విశ్వాసాన్ని కొనసాగించేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. తాను డాక్టర్ అవ్వాలని కోరిక ఉందని అప్పటి పరిస్థితులకు కనుగు ణంగా వ్యవసాయ విద్యను అభ్యసించి రైతాంగానికి విస్తృత సేవలు అందించాలని లక్ష్యంతో ఉద్యోగానికి రిజైన్ చేసి కంపెనీని 2007లో హైదరాబాద్ వేదికగా ప్రారంభిం చానన్నారు. ప్రస్థానం ప్రారంభించిన నోవా నోవా అగ్రి టెక్ అన్నదాతల శ్రేయస్సు కోసం అనేక పరిశోధనలు జరిపి నాణ్యమైన ఉత్ప త్తులను అందించిందన్నారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించి రైతులకు అభ్యున్నతికి విశేష సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. రైతన్న లకు నాణ్యమైన ఉత్పత్తుల అందించి బాసటగా నిలిచిందన్నారు.

**అన్నదాతల నమ్మకమే విజయం...**

అన్నదాతల నమ్మకమే సంస్థ విజయానికి చిహ్నమని నోవా అగ్రిటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటుకూరి కిరణ్ కుమార్ అన్నారు.''నోవా అగ్రిటెక్‌పై రైతన్నల నమ్మకం విశ్వాసంతో అంకితభావంతో వ్యవ సాయ ఉత్పత్తులను రూపొందించి కంపెనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సీఈవో మందలపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు డీలర్లు ఇదే స్పూర్తితో అన్నదాతలకు సేవలు అందిస్తూ మరింత ముందుకు సాగాలన్నారు. కంపెనీకి కీర్తి ప్రతిష్టాలను పెంచే దిశగా అన్నదాతల అవసరాలకు అనుగుణంగా విస్తృత సేవలు అందించాలన్నారు. 700రకాల ఉత్పత్తుల ను రైతులకు అందిస్తూ విశేష సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాజేష్ , నేషనల్ మార్కెటింగ్ హెడ్ హర్ష, రీజినల్ మేనేజర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.